అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేశారు
- ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా మంచి పాలన అందిస్తున్నాం
- త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తాం.. ఇది ప్రజా ప్రభుత్వం

వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో మేలు చేసి చూపించాం

పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృశ్యాలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో మేలు చేసి చూపించామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట పంచాయితీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. అధజకార యంత్రాంగంతోపాటు టిడిపి నేతలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్తూ గత 100 రోజుల్లో చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చిందని విమర్శలు చేశారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా కేవలం వంద రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చామని అన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, అన్న క్యాంటీన్లు ఇలా చాలా కార్యక్రమాలలో చేపట్టినట్లు వివరించారు. రైతులకు ఇవ్వాల్సిన నిధులు కూడా చెల్లించామన్నారు. ఓవైపు వరదలు, మరోవైపు అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నడుపుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ వంద రోజుల్లోనే అమరావతికి 15,000 కోట్లు పోలవరానికి 12,500 కోట్ల రూపాయలు, చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. పంచాయితీల అభివృద్ధికి నిధులు కూడా విడుదల చేశారని గుర్తు చేశారు. ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారాలోకేష్‌లు రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో ఎక్కువ భాగం అమలు చేశామని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్, రుద్రంపేట పంచాయితీ సెక్రెటరీ మల్లికార్జున రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర ఇశ రాయల్ మురళీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంగారామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహా, మాజీ ఎంపిపి శ్రీనివాసరెడ్డి, భక్తవత్సలం నాయుడు, పంచాయితీ అధ్యక్షులు ఎస్ఎం.భాష, నాగభూషణం, సుధాకర్, బోయ పాటి బాలప్ప,కుమార్‌నాయుడు, ఖాసీం, వడ్డే వెంకటరాముడు, బూత్ ఇన్‌చార్జ్ వెంకటరాముడు, ఐటిడిపి నగర ఉపాధ్యక్షుడు ఉప్పర మహేష్, శీనప్ప, నాగ, శివ, అంజి, ఉప్పర ఆది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం-అభివృద్ధే ధ్యేయంగా సాగిన టిడిపి కూటమి పరిపాలన

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

వందరోజుల మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, వందరోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం, ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా రంజకంగా అమలు చేసామని, సమర్థుడైన చంద్రబాబునాయుడు పాలనలో రా ష్ట్రం ముందుకు సాగుతోందని, అందుకే వందరోజుల్లోనే మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వందరోజుల పాలన పండుగలో భాగంగా తొలిరోజున కళ్యాణదుర్గం మండలం శీబావి, ఒంటిమిద్ది, మున్సిపాలిటీలోని 13వ వార్డులోని వడ్డేకాలనీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశాల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు వందరోజుల పాలన కేక్‌ను కట్ చేసి ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో భారీ మెజారిటీలతో అధికారాన్ని అప్పగించారని, ప్రజల నమ్మకాన్ని నెరవేరుస్తూ ప్రభుత్వం కూడా బాధ్యతతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మూడు సిలిండర్ల ఉచిత సథకంలో దీపావళి కానుకగా తొలి సిలిండర్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళలకు రూ.1,500 పథకానికి రూపకల్పన జరుగుతోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల హామీల్లో బాగంగా సామాజిక పెన్షన్లను ప్రతినెలా 1వ తేదిన అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జలజీవన్ పథకంలో భాగంగా త్వరలోనే గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా విజయవాడ వరద బాదితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పనిచేసిన తీరు అందరి ప్రశంసలను అందుకుందన్నారు. తిరుపతి ప్రసాదంలో జంతువుల కొవ్వు పదార్థాలతో కూడిన నెయ్యిని లడ్డు తయారీలో వాడిన వైనం బాదాకరమన్నారు. జిల్లాలో వెనుకబడిన కళ్యాణదుర్గంలో 114 చెరువులకు సాగునీరు అందించే పథకాన్ని నెరవేర్చి ప్రజల, రైతుల కలలు నెరవేర్చేందుకు కృషి జరుగుతోందన్నారు. ప్రజలు అశిస్తున్న మంచి పథకాలను అమలు చేసి మంచి ప్రభుత్వంగా ప్రజల గుండెల్లో స్థానం నిలుపుకుంటామని హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి రమేష్, అయా గ్రామాల సర్పంచులు కవిత బొజ్జన్న, కౌన్సిలర్లు అనసూయ, గంగమ్మ, జనసేన బాల్యం రాజేష్, బిజెసి సోమశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డైవర్షన్ రాజకీయాల్లో చంద్రబాబు దిట్ట

- సూపర్ సిక్స్ హామీల ఊసే ఎత్తని చంద్రబాబు - తల్లికి వందనం లేదు.. కానీ నాన్నకు ఇంధనం రెడీ
- రూ.99కె క్వార్టర్ మందు ఇస్తామంటూ కూటమి ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి చెబుతారా..?
- అవినీతిపై సాక్షాత్తు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే రోడ్డెక్కుతున్నారు
- బాధితుల పోలీస్‌స్టేషన్ కెళ్తే ఊరు విడిచి పొమ్మని పోలీసులు చెబుతున్నారు
- లాడ్జిలు జూద గృహాలుగా మారిపోయాయి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైకాపా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్రైవర్షన్ రాజకీయాల్లో దిట్ట అని, టిటిడి లడ్డు, వరదలు ఏదో ఒకటి చెప్పి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితిలో ఉన్నారని, ఇది మోసకారి కూటమి ప్రభుత్వం అంటూ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. తల్లికి వందనం లేదు గానీ నాన్నకు ఇందనం రెడీ అనే రీతిలో చంద్రబాబు ప్రభుత్వం ముందుకెళ్తోందని, 99 రూపాయలకే క్వార్టర్ మద్యాన్ని ఇస్తా ఉంటున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర కూటమి ప్రజా ప్రతినిధులు మహిళల వద్దకు వెళ్లి ధైర్యంగా చెబుతారా అని ఆయన సవాల్ విసిరారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు వెళితే.. అవినీతి మూడు అడుగులు ముందుకొచ్చిందని విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడు తూ.. కూటమి ప్రభుత్వ 100 రోజులపాలనా వైఫల్యాలను ఎండగట్టారు. ఆయన ఏమన్నారంటే కొత్త ప్రభుత్వానికి ఐదారు నెలలు సమయం ఇవ్వాలని అనుకున్నాం.. కానీ 100 రోజులుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలనే బయటకు వచ్చి మాట్లాడుతున్నామన్నారు. జర్మనీ నియంత హిట్లర్ వద్ద గ్లోబెల్స్ అని మంత్రి ఉండేవాడు. అపద్దాలను నిజాలుగా, నిజాలను అపద్దాలుగా ప్రచారం చేసేవాడు. ఈ రోజు గ్లోబెల్స్‌కు మించిపోయేలా కూటమి ప్రభుత్వం తీరు ఉందన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఖజానాలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఉంది. అయినా ఆ రోజు మేం రూ.2.27 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశామన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఖజానాలో రూ.7వేల కోట్లుఉంది. అయినా ఈ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేకపోయింది. బహుశా దేశచరిత్రలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టకుండా ఉన్న ప్రభుత్వం ఇది మాత్రమే అని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి వస్తుందన్న కారణంతోనే పూర్తి బడ్జెట్ పెట్టలేదు. ఈ రోజు ఇది మంచి ప్రభుత్వం పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు. అసలు ఏం చేశారని ఈ ప్రభుత్వం మంచిది..? ఖరీఫ్ సీజన్ 10 రోజుల్లో ముగుస్తుంది. ఈ ఏడాది రైతులు అప్పుచేసి పంటసాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో వైసీపీప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే రైతులకు పెట్టుబడి సాయం అందించాం.. కానీ ఈ రోజు రూ.20వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు అసలు పట్టించుకోలేదు. ఏరుదాటే వరకు ఓడ మల్లప్ప.. ఏడు దాటాక బోడి మల్లప్ప అనే నైజాం చంద్రబాబుది. అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ గురించి పట్టించుకోవడం లేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే ఇస్తున్నారు. గతంలో జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో రూ.15వేలు ఇచ్చింది. 2019లో ప్రభుత్వం ఏర్పడ్డాక అదే విద్యా సంవత్సరంలోనే అమ్మఒడి నిధులు ఇచ్చామన్నారు. ఆ తర్వాత ప్రతిఏటా అకడమిక్ ఇయర్‌ప్రారంభంలో జూన్‌లో వేసుకుంటూ వచ్చామన్నారు. జగన్ సీఎం అయి ఉంటే అమ్మఒడి వచ్చేది, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు వైసీపీ పాలనలో ఉన్న చేయూత పథకం, ఈబిసి నేస్తం, కాపునేస్తం, వాహన మిత్ర పథకాలన్నీ ఇప్పుడు రద్దు చేసినందుకు ఈ ప్రభుత్వం మంచిదా..? ఈ పథకాలన్నీ మీకు మేలు చేయడం కోసమే రద్దు చేశామని ప్రజలకు చెప్పలగలరా..? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్‌ను 4వేలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు ఈ హామీ ఊసే ఎత్తడం లేదు, ఉచిత బస్సు అన్నారు, అదీ అమలు చేయలేదు, ఇంకా ఏ ముఖం పెట్టుకుని జనంలోకి వెళ్తారు.. అని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో 58 రోజులు వర్షమే పడలేదు. అనంతపురం జిల్లా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. 58 రోజులపాటు చుక్కనీరు పడలేదు, జూన్‌లో వేసిన పంట పోయింది. అయినా కరువు గురించి ఏ ఒక్కరూ మాట్లాడడం లేదు అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో వచ్చిన వరద దురదృష్టకరం. అందరూ స్పందించాల్సిందే.. కానీ అక్కడ వరదను చూపించి ఇక్కడ కరువును విస్మరిస్తే.. ఎలా..? జిల్లా గురించి అన్న విషయాలు తెలిసిన వాళుల కూడా మౌనం వహిస్తున్నారు అని ఆయన విమర్శించారు. రాయలసీమలో వర్షాలు లేకపో ఎయినా నెలముందుగానే శ్రీశైలంప్రాజెక్టు నిండిం ది. డ్యాం నిండినాక 20 రోజులు అయిన హంద్రీ నీవాకు నీరు వదల్లేదు. 3850 క్యూసెక్కులు రావాల్సి ఉంటే 2,200 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నపరిస్తితిఉంది. నాలుగు పంపులు మాత్రమే ఆడుతున్నాయి. కర్నూలు వద్ద టీడీపీ నాయకుడు ఎ న్‌హెచ్ పనులు చేస్తున్న కారణంగా కేవలం 1350క్యూసెక్కులకే పరిమితంఅవుతున్నా కలెక్టర్ నుంచి ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడడం లేదని ఆయన విమర్శించారు.

నీటి లెక్కలు ఆగమ్యగోచరంగా ఉన్నాయి..

ఇక తుంగభద్ర నుంచి 2400 క్యూసెక్కులు రావాల్సి ఉండగా బార్డర్‌లో 1800 క్యూసెక్కుల కంటే డ్రా చేయని పరిస్థితి ఉంది. కానీ ఇప్పటికే 9 టీఎంసీల డ్రా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. హెచ్ఎల్ఎంసికి 1.1 టీఎంసీ వాడుకున్నట్లు అధికారికంగా చెబుతున్నారు. పిఏబిఆర్‌లో 2.3 టీఎంసీ నిల్వ ఉంది. ఎంపిఆర్‌లో 1.5 టీఎంసీ మాత్రమే ఉంది. తుంగభద్ర నుంచి నీరు రాకముందే పిఏబిఆర్‌లో 0.6 టీఎంసీ ఉంది. దాంతో కలిసి ఇప్పుడు పిఏబిఆర్‌లో 2.3 టీఎంసీల అయ్యింది. గతంలోనే ఎంపిఆర్‌లో కూడా 0.2 టీఎంసీల వరకు ఉండేది, మిగతా నీరు ఏమయ్యాయని అడిగితే బార్డర్‌లోనే 1.5 టీఎంసీలు ఆవిరి అయిపోయాయయని అధికారికంగానే చెబుతున్నారు. అంతా ఆగమ్య గోచరంగా మారిపోయింది అని అనంత వెంకటరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

ఇసుక, మట్టి దోపిడిపై టీడీపీ ఎమ్మెల్యేలు పోలీసుస్టేషన్ వద్ద నిరసన చేస్తున్నారు కదా..?

కూటమి అధికారంలోకి వచ్చాక జిల్లాలో మట్టి, ఇసుక దోపిడి జరుగుతోంది అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి ఘాటుగా ఆరోపణలు చేశారు. ఇసుక దోపిడి చేస్తున్నారని మీ ఎమ్మెల్యేలే చెబుతున్నారు అని పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు అని, ఉచిత ఇసుక పేరుతో గడిచిన మూడు నెల్లో దోపిడి చేశారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాల్లో వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా తీసుకోవడం లేదు. దాడులకు గురైన వారు పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే ఏకంగా ఊరు విడిచిపోండని చెప్పే దుస్థితిలో పోలీస్ వ్యవస్థ ఉంది అని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. అనంతపురం జిల్లాలో శాంతి భద్రతలు లోపించాయి. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ సైన్యాలను పెట్టుకుని వసూళ్లు చేస్తున్నారని అదే పార్టీకి చెందిన వాళ్లు చివరకు ఎస్పీకి వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. కూటమి నేతలు దోపిడి చేయడమే లక్ష్యంగా వెళ్తున్నారన్నారు ఈ వంద రోజుల కూటమి పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు.. అవినీతి మూడు అడుగులు ముందుకు వచ్చింది. ఎలా సంపాదించుకోవాలన్న ఆలోచనే ప్రజా ప్రతినిధుల్లో ఉంది. జిల్లా అనేక లాడ్జిలు జూద కేంద్రాలుగా మారిపోయాయి. నియోజకవర్గాల్లో పేకాట స్థావరాలు వెలుస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలోనే ఈ తంతు జరుగుతోంది. అడుగడుగునా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

మండలంలో 3.60 కోట్ల సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

- రంగం పేట తూముచర్ల తగరకుంట రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం.. - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

సిసి రోడ్ల నిర్మాణ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఐదేళ్లపాటు అరాచకపాలన చూసిన ప్రజలు వంద రోజులుగా మంచి పాలన చూస్తున్నారని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో పర్యటించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను వివరించారు. అలాగే గ్రామాల్లో ప్రజలు అన్ని సమస్యల్ని కూడా ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ అధికారులకు చెప్పి పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని ముత్తవకుంట్ల, బాలేపాళ్యం, కనగానపల్లి, తగరకుంట, తూముచెర్ల, వేపకుంట, మద్దల చెరువు గ్రామాల్లో ఆమె పర్యటిస్తూ.. 3 కోట్ల 60 లక్షలతో చేపట్టిన సిసిరోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కనగానపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు సురేష్ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మామిడి మొక్కలను అధికారులు, నాయకులతో కలిసి నాటారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో ఏం చేశారంటే చెప్పుకునేందుకు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభజంచామన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తున్నామన్నారు. మెగా డిఎస్సీ, అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రద్దు, నీరు చెట్టు, విజయవాడ వరదల్ని ఎదుర్కొని అండగా నిలబడడం అలాగే కేంద్రం నుంచి నిధులు అన్నారు.. ఈ క ఆర్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అనిల్‌కుమార్, మండల కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయకులు నెట్టెం వెంకటేషులు, వేపకుంట సుధాకర్, బిల్లే దామోదర్, భానుకోట యువరాజ్, రాజాకృష్ణ, పంచాయితీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక లాభాలు వచ్చే ఉద్యాన వన పంటలపై రైతులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ఉద్యాన వన పంటలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే ఉద్యాన వన పంటలపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ వ్యాఖ్యానించారు. శుక్రవారం పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో హర్షవర్ధన్ రెడ్డికి చెందిన అరటి తోటను, కొత్తచెరువు మండలంలో బైరాపురం గ్రామానికి చెందిన హరి వర్ధన్ రెడ్డికి చెందిన అరటి తోటలో అంతర్‌పంటలను, చిలమత్తూరు మండలం కొండూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ముద్దేపల్లి గ్రామానికి చెందిన రైతు దానిమ్మ పంట్ల తోటలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా రైతుల యొక్క అనుభవాలను పంటల ఎగుమతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యాన అధికారి వివిధ రకాల పండ్లను, వాటి మార్కెట్ వివరాలను తెలుసుకొని అనంతపురం, బెంగుళూరు మార్కెట్‌లకు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్, మండల ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

సులభతరంగా ఇసుక బుకింగ్

నూతన ఇసుక పాలసీ ప్రకారం ఇసుకను ఉచితంగా, సులభంగా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్యాండ్ బుకింగ్ పోర్టల్‌ను అమలులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత ఇసుకను పొందేందుకు రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ వారు ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ https://www.sand.ap.gov.in/ నందు వర్చువల్ విధానం ద్వారా బుక్ చేసుకోవచ్చని, శుక్రవారం నుండి సిసి రేవు, పిసి రేవు వద్ద ఇసుక సరఫరాకు అనుమతి, మీకు కావాల్సిన ఇసుక లభ్యమౌతుందన్నారు. మీకు దగ్గర్లో ఉన్న ఇసుక డిపోను ఎంపిక చేసుకొని ఇసుక ధర టన్ను ఒక్కింటికి ఉచితం, నిర్వహణ ఖర్చులు, అదనపు ఖర్చులు రూ.399లు చెల్లించాలన్నారు. ప్రతి రోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు లోడింగ్ ఉచిత ఇసుక విధానంలో కొత్తమార్గదర్శకాల మేరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జావాబుదారి తనంతో ఉచిత ఇసుక పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ/వార్డు సచివాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని లేదా వ్యక్తిగతం కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సంజు శామ్‌సన్,అభిమన్యూ ఈశ్వర్ సెంచరీలు

- నిరాశ పరిచిన సూర్యకుమార్ యాదవ్ - ఇండీయా డీ 349 అలౌట్ - ఇండీయా సీ జట్టు 217/7 - ఆర్థసెంచరీ చేసిన అభిషేక్ పోరెల్ - అసర్తి కరంగా దులీప్ ట్రోఫీ

అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:

దులీప్ క్రికెట్ టోర్నమెంట్ ఆసక్తికరంగా కొనసాగుతుంది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఇండీయా ఏ,సీ,జట్ల మధ్య,ఇండీయా బీ,డీ జట్ల మధ్య ఆఖరి రౌండ్ మ్యాచ్ శుక్రవారం జరిగింది.ఇండీయా డీ ఆటగాడు సంజు శామ్‌సన్ సెంచరీతో అకట్టుకున్నాడు.ఇండీయా బీ బౌలర్ శౌనీ 5 వికెట్లు పడగోట్టాడు.ఇండీయా బీ జట్టు కెప్టెన్ అభిమన్యూ ఈశ్వర్ రెండోసెంచరీ నమోదు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేసి ప్రేక్షకులను నిరాశపరిచాడు.మరో మ్యాచ్‌లో ఇండీయా ఏ జట్టులో శాశ్వత్ రావత్ 124,అవేశ్ ఖాన్ అర్థ సెంచరీ సాధించారు. ఇండీయా సీ జట్టులో అభిషెక్ పోరెల్ అర్థ సెంచరీ చేశాడు.

ఓవర్ నైట్ స్కోర్ 306/5 పరుగులతో ప్రారంభించిన ఇండీయా డీ జట్టు ఇండీయా బీ బౌలర్ నవదీప్ శౌనీ దాటికి 87.3 ఓవర్లలో 349 పరుగులకు అలౌట్ అయ్యింది.నవదీప్ శైనీ (5వికెట్లు) నిప్పులు చెరిగే వేగంతో బంతులను సందించాడు.దీంతో శుక్రవారం ఉదయం 43 పరుగులు మాత్రమే చేసి మిగతా 5 వికెట్లను ఇండీయా డీ జట్టు కోల్పోయింది.డీ జట్టులో స్టార్ ఆటగాడు సంజు శామ్‌సన్ సెంచరీ సాధించాడు.అనంతరం ఇండీయా బీ జట్టు ఆటముగిసే సమయానికి 56 ఓవర్లలో 6 వికెట్టు కోల్పోయి 210 పరుగులు చేసింది.జట్టులో అభిమన్యూ ఈశ్వర్ మరోసారి మరథాన్ ఇన్నింగ్స్ ఆడారు.170 బంతుల్లో 13 ఫోర్లు,సిక్సర్ సహాయంతో 116 పరుగులు చేశాడు.జగదీస్ 12,సుయాష్ ప్రభుదేశాయ్ 16,ముషీర్ ఖాన్ 5,సూర్యకుమార్ యాదవ్ 5,నితీష్‌కుమార్‌రెడ్డి డకౌట్ అయ్యారు.క్రీజ్‌లో వాషింగ్‌టన్ సుందర్ 39,రాహుల్ చాహర్ ఉన్నారు.ఇండీయా డీ బౌలర్లు అర్షదీప సింగ్ 3,ఆదిత్యా థాకరె 2 వికెట్లు తీసుకున్నారు.

ఇండీయా సీ 216/7 : ఇండీయా ఏ బౌలర అఖిబ్ ఖాన్,శామ్స్ ములానీ ధాటికి ఇండీయా సీ జట్టు ఆట ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి 216 పరుగులు చేసింది.అఖిబ్ ఖాన 3,సామ్స్ ములానీ 2 వికెట్లు తీసుకున్నారు.ఇండీయా సీ జట్టులో అభిషేక్ పోరెల్ అర్థ సెంచరీ సాధించాడు.113 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లతో 82 పరుగులు చేశాడు.బాబా ఇంద్రజిత్ 34,రుతురాజ్ గౌక్వార్డ్ 17,సాయి సుదర్శన్ 17 పరు

బస్సునడపాలంటూ గ్రామస్థులు వినతి...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

ఏటిఎం హేమతలతో మాట్లాడుతున్న గ్రామస్థులు

కర్ణాటకలోని బళ్లారి జిల్లా కేంద్రం నుండి అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం మీదుగా హెచ్.సిద్దాపురం, హెచ్ఎస్.తాండ గ్రామాల మీదుగా కర్ణాటక విటలాపురం తదితర ప్రాంతాలకు కెఎస్ఆర్టీసి బస్సు వెళుతోంది. శుక్రవారం డి.హీరేహాళ్ మండలం లోని మలపనగుడి మీదుగా నడపాలని గ్రామస్థులు బళ్లారి నుండి మా గ్రామం మీదుగా గంగులాపురం, రాజాపురం తదితర గ్రామాలకు వెళ్లే బస్సును మా గ్రామంపై నడపాలని వారు బళ్లారి డిపో ఏటిఎం హేమలతను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రేష్, గ్రామస్థులు దుర్గయ్య, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి.... సర్పంచ్ పరమేశ్వర

రాయదుర్గం(బొమ్మనహాళ్), సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మొక్కలు నాటుతున్న సర్పంచ్ పరమేశ్వర

ప్రతి ఒక్కరు మొక్కక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని, అలాగే గ్రామాల్లో పర్యావరణాన్ని కాపాడాలని బొమ్మనహాళ్ మండలం లోని నేమకల్లు గ్రామ సర్పంచ్ పరమేశ్వర విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటడం వాటిని సంరక్షించుకోనే బాధ్యతలను తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడంతో బావితరాలకు మంచి వాతావరణంతో పాటు ఆరోగ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పైని సన్మానించిన చిన్న కృష్ణ

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

ఎస్పైని సన్మానిస్తున్న ఎస్సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ

మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పై ఈశ్వరయ్యను శుక్రవారం ఎస్సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ, తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎస్పై ఈశ్వరయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువే వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట ఐటిడిపి మండల అధ్యక్షులు రవిచంద్ర, కేజీబీవి స్కూల్ ఛైర్మెన్ పాలయ్య, మంజునాథ, మారెన్న, పిడి వన్నూరప్ప, ఆంజినేయులు, ప్రవీణ్, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు 151మంది అభ్యర్థులు హాజరు

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు...

రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా కార్యక్రమానికి 151మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎయిర్టెల్ పేమెంట్స్, అమర్‌రాజా బ్యాటరీస్, వికాస మరియు డిఎస్సీ, రిలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మొత్తం 5కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. జామ్‌ళాకి 151మంది అభ్యర్థులు హాజరుకాగా అందులో 81మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలలో కళాశాల సీనియర్ లెక్చరర్ సోమ్లానాయక్, కంపెనీ ప్రతినిధులు, డిఆర్డీఏ కోఆర్డినేటర్ ఓబులేష్, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ రాము, ప్లేస్మెంట్ ఆఫీసర్ హర్ష మరియు ఎస్‌పిఓ అలీషా కలాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం....

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

బహుమతులు అందిస్తున్న ఎంపిటిసి మొండి మల్లికార్జున

ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపిటిసి మొండి మల్లికార్జున, సర్పంచ్ సుందర్శన్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల స్థాయిలోని ఆయా ఉన్నత పాఠశాలల పరిధిలో సోమలాపురం ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల నిర్వాహణ ఎంపిటిసి మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎంపిటిసి చెప్పారు. ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంకు హాజరుకండి -కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త,

మండల కన్వినర్ శ్రీరాములు

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు ప్రతికా ప్రకటనద్వారా తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా శనివారం మండలంలోని సంతే కొండాపురం గ్రామ పంఛాయితీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంకు మన కళ్యాణదుర్గం ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు హాజరు అవుతారని ఈకార్యక్రమంకు మండంలోని జనసేనా, తెదేపా, బీజేపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, డీలర్‌లు కార్యకర్తలు అందరు పాల్గోని కార్యక్రమంను విజయవంతం చేయాలని తెలిపారు.

చాకలి రేవు సమీపంలో భూములను పరిశీలించిన అధికారులు

భారీగా కాలువలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించిన ఇరిగేషన్‌శాఖ అధికారులు

కంబదూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కాలువ ఆక్రమణలను పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రం లోని చాకలిరేవు వంక సమీపంలో భూములు కొనుగోలు పేరిట వంకలు, వాగులు, కాలువలు, ఆక్రమణలకు గురవుతున్నట్లు వార్తలు రావడంతో శుక్రవారం డిప్యూటీ తహశీల్దారు నారాయణస్వామి, ఇరిగేషన్ శాఖ ఏఈ మనోజ్ శుక్రవారం భూములను పరిశీలించారు. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన భూములలో క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు భారీగా కాలువలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించామని తెలియజేశ్శారు. ఆ భూములలో పనులు చేపడుతున్న భూ యజమానులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారమే పనులు చేపట్టాలని కాలువలు వంకలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తిగా సర్వే జరిపేంత వరకు ఎటువంటి పనులు చేపట్టకూడదని భూ యజమాన్యాలకు సూచించారు. కాలువలను కప్పేసి కబ్జా చేయడం వలన వర్షం కురిసినప్పుడు చెరువు నుంచి వచ్చే నీటి ప్రవాహానికి పంటలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ సర్వేలు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయాన్ని అందించిన స్కూల్ యాజమాన్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మంత్రికి చెక్కులను అందజేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

మండల పరిధి లోని బి.రామసాగ్రం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో విజయవాడలో వరదల కు నష్టపోయిన బాధితులకు మండలంలో విరాళాలను సేకరించి శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం 1,87,000, స్పాన్సర్ క్లబ్ 65,000, ఉరవకొండ నిశ్వార్థ సేవా ట్రస్ట్ 65,000 సన్‌రైజర్స్ స్కూల్స్ 45,501 ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు చెక్కుల రూపంలో అందించారు. అందులో భాగంగా గొల్లనదొడ్డి గ్రామానికి చెందిన ప్రాథమిక ఉపాధ్యాయురాలు 5వేలరూపాయలు వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పిసీఈఓ ఓబుళమ్మను కలిసిన జడ్‌పిటీసి ప్రభావతమ్మ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త,

జడ్‌పిసీఈఓను కలిసిన జడ్‌పిటీసి ప్రభావతమ్మ

అనంతపురంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంకు హాజరైన జడ్‌పిటీసి ప్రభావతమ్మ జడ్‌పిసీఈఓ ఓభుళమ్మను కలిసి పుష్పగుచ్చం అందజేసిన జడ్‌పిటీసి ప్రభావతమ్మ బ్రహ్మసముద్రం మండలం వెనుక బడిన మండల కనుక మండలానికి అదనపు నిధులు మంజూరుచేసి మండల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

టిడిపిలో కొందరికే న్యాయం జరుగుతుంది

- కార్యకర్తల ఆవేదన - టిడిపి పార్టీ కోసం కష్టపడ్డాం

గుర్తింపు లేదు : బాగేపల్లి రాజా

కంబదూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అడ్మినిస్ట్రేషన్ అధికారితో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

పార్టీ పుట్టిన పుడు నుంచి టిడిపి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాం పార్టీని నమ్ముకుని ఉన్నందుకు మాకే అన్యాయం జరుగుతుందని టిడిపి కార్యకర్త బాగేపల్లి రాజా కొంత మంది టిడిపి కార్యకర్తలు వారికి జరుగుతున్న అన్యాయంపై శుక్రవారం మీడియా సమావేశంలో తీవ్రంగా మండిపడ్డారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపిపార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాము ఎన్నికల సమయంలో నిద్ర లేకుండా పార్టీ గెలిచేందుకు కృషి చేశామన్నారు. అయితే ఈ రోజు కంబదూరు మండల నాయకులు మాకు అన్యాయం చేస్తున్నారని టిడిపి కార్యకర్తలు మ ఈడియాతో ఆగ్రహంవ్యక్తం చేశారు. ఎంతో మంది కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్దకు వస్తే నాయకుల కోసం టీలు కూడా మోసామని ప్రస్తుతం తమ పరిస్థితి చాలా దారుణంగా ఉందని కార్యకర్తలు తమ బాధను వ్యక్తం చేశారు. ఏరు దాటేంత వరకు ఏటి మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అనే చందంగా మండల నాయకుల తీరు ఉందని కార్యకర్తలు మండి పడ్డారు ఇప్పటికే చాలా పనుల్లో మాకు అన్యాయం జరిగింది ఇక మేలు కోకుంటే అన్యాయం జరుగుతుందని ఉద్దేశ్యంతోనే ముందుకు వచ్చామన్నారు. అనంతరం కంబదూరు ఎంపిడిఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, ఏఓ ఆంజినేయులు, ఉపాధి ఏపిఓతో టిడిపి కార్యకర్తలు, అభిమానులు వాగ్వాదానికి దిగారు, ఎమ్మెల్యేతో మాట్లాడేంత వరకు పనులు నిలబెట్టాలని అధికారులకు తెలియజేశారు.

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి కార్యకర్త రాజు

పల్లేపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పల్లేపల్లి గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. పై అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం సర్పంచ్ రాధామ్మ అద్యక్షతన అంగన్వాడీ పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు, పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు సామూహిక స్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఆదిలక్ష్మి, అంగన్వాడీ వర్కర్ సుజాత, ఉలిగమ్మ, వెల్ఫేర్ శారద, ఎంఎస్‌కె జ్యోతి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి

హిందూపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మార్కెట్‌యార్డు అధికారులతో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

హిందూపురం మార్కెట్ యార్డులో రైతులు నష్టపోతున్నారని రైతు సంఘం సభ్యులు ధనాపురం వెంకరామిరెడ్డి పిలుపు మేరకు శుక్రవారం రమేష్‌రెడ్డి తదితరులు మార్కెట్‌యార్డుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌యార్డలో ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధించాలని హమాలీలు రైతుల వద్ద మిరపకాయలు తీసుకోకుండా డబ్బులు రూపాయి అయినా కూలీలు నిర్ణయించాలని గతంలో నిర్ణయించిన విధంగా కమీషన్ పర్సంటేజ్ నాలుగు శాతం మాత్రమే తీసుకోవాలని ప్రస్తుతం మిరపకాయల ధర పడిపోవడం వద్ద రేట్లు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు సరుకు అమ్మిన వెంటనే నిర్ణయించిన ధర మేరకు నగదు రూపంలో బ్యాంకు రూపంలో కానీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించ కపోతే కేంద్రం దృష్టికి తీసుకెళతానని ఆయన హెచ్చరించారు. దీంతో అధికారులు స్పందించి మార్కెట్ రైతులు, వ్యాపారులు, హమాలీలు కమీషన్ ఏజెంట్లను అందరిని కలిపి ఒక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్, సిద్ధారెడ్డి, గణేష్, రవితేజరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగితో అసభ్యకరంగా మాట్లాడడం తగదు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గం శాసనకోట పంచాయతీ తెలుగుదేశం పార్టీకి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి సచివాలయం ఉద్యోగి పవన్‌కుమార్‌రెడ్డితో అసభ్యకరంగా మాట్లాడడం తగదని రెడ్డి జెఎసి నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్‌కుమార్‌రెడ్డితో అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జెఎసి జిల్లా గౌరవాధ్యక్షులు అంజన్‌రెడ్డి, హిందూపురం నియోజకవర్గం కార్యదర్శి నరసింహారెడ్డి, సుబ్బిరెడ్డి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ఎల్లారెడ్డి, లేపాక్షి, చిలమత్తూరు. సోమందేపల్లి జెఎసి నాయకులు పాల్గొన్నారు.

నీట్‌లో విద్యార్థి ప్రతిభ

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం మండలం మనేసముద్రం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ ప్రసాద్ కుమారుడు విక్టర్‌శ్యామ్ నీట్ ఎంట్రెన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 5514 ర్యాంకు సాధించి కుప్పం మెడికల్ కళాశాలలో సీటు పొందాడు. దీంతో శుక్రవారం మనేసముద్రం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, తదితరులు విద్యార్థిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ కనబర్చడం గొప్ప విషయమన్నారు. విక్టర్‌శ్యామ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని కొడికొండ జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడామైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ మురార్జిదేశాయ్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సత్యసాయి, హెచ్ఎంలు కృష్ణానాయక్, నౌషద్, అలీముల్లా, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి సెల్‌పాయింట్ యజమాని బాలాజీ, అశ్వర్థప్పల చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌నాయక్, సిబ్బంది, పిడి రాఘవేంద్రలు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ పోటీల్లో పిడిలు రామమూర్తినాయక్, మారుతిప్రసాద్, జయచంద్ర, నాగరాజు, రాజమ్మ, జయంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

100 రోజుల్లో సంక్షోభంలోనూ సంక్షేమం సాధించాం

-గోరంట్ల 4వ సచివాలయంలో ఇది మన ప్రభుత్వం కార్యక్రమాలు

-మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సోమశేఖర్

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 100రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజల్లో ఇది ఒక మంచి ప్రభుత్వం అనిపించుకునేలా పాలన సాగిస్తున్నామని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. పట్టణంలోని 4వవార్డు సచివాలయం పరిధిలో ఇది మన ప్రభుత్వం కార్యక్రమంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం ముద్రించిన కరపత్రంలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పరిపాలనలో చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వంద శాతం చేరుతున్నాయని ఇందులో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఇంటింటికి తీసుకెళుతున్నామన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఇఆర్‌డి బాబురావు, జనసేన మండల కన్వీనర్ సంతోష్, వార్డు మెంబర్ లక్ష్మీనాగరాజు, ఉమర్‌ఖాన్, ఉస్మాన్, అమానుల్లా, అజంతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు, గిద్దలూరు రామ్మోహన్, బొబ్బిలి రాము, గుంటిపల్లి చంద్ర, జనసేన డీలర్లు చిలమత్తూరు వెంకటేష్, పాగుతోట వెంకటేష్, చౌడేశ్వరికాలనీ శ్రీనివాసులు, నూరుమహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి పిహెచ్‌సిలో ఆలయ చైర్మన్ రామానందన్ అన్నదానం

లేపాక్షి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని శుక్రవారం వైద్యపరీక్షలకు హాజరైన 50 మంది గర్భవతులకు రమామణి ట్రస్టు ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మర్ కరణం రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్‌లు గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లీబిడ్డ క్షేమంగా వుండాలంటే డాక్టర్ల సలహాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గర్భవతులు, ఆలయ చైర్మన్ రామానందన్ మిత్రులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

శెట్టూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలన పూర్తి చేసుకొన్న సందర్భంగా శెట్టూరు మండలం బచ్చేహళ్లి గ్రామంలో మధ్యాహ్నం 12:00 గంటలకు 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం నిర్వహించనున్నారని, ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. కావున శెట్టూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు స్టోర్ డీలర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

విద్యతో పాటు క్రీడానైపుణ్యత ఆవశ్యకం

- మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

నేటి సమాజంలో విద్యార్థులు విద్యనుపార్జనతో పాటు క్రీడానైపుణ్యతను పెంపొందించుకోవాలని తద్వారా దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. ఏపి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి 15 పైగా ఉన్నత పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారికి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చదరంగం, షెటిల్, తదితర పోటీలను నిర్వహించనున్నారు. మండల స్థాయిలో నిలిచిన విజేతలకు ఈ నెల 26,27 తేదీల్లో నియోజకవర్గం స్థాయిలో గుంతకల్లులో పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు పిఇటి పుష్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరదబాదితులకు లక్షరూపాయల సాయం

- ముఖ్యమంత్రి సహాయనిధి డిడిని ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అందజేసిన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

డిడిని ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అందజేస్తున్న దృశ్యం

విజయవాడ వరదబాదితుల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సమితి అధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు, పాఠశాలలు, దాతల వద్ద నుండి సేకరించిన లక్షరూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి పేరున తీసిన డిడిని శుక్రవారం ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అందజేసారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ప్రసంగిస్తూ విజయవాడ వరదల్లో చిక్కుకున్న బాదితుల కోసం ప్రభుత్వం ఎంతో కృషికి, స్థానిక ఎమ్మెల్యే వరద బాదితుల కోసం రూ.50లక్షల చెక్కును అందజేసిన స్ఫూర్తికి స్పందించిన కళ్యాణదుర్గం ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సమితి అధ్వర్యంలో స్పందించు-సాయమందించు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో కరువు ఉన్నా దాతృతా ్వనికి కొదువ లేదని, ఉద్యోగ సంఘాలు కూడా స్పందించి తాము సైతమంటూ విరాళాలు అందజేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కో-అర్డినేటర్ అశోక్‌కుమార్, ఎంఇఒలు తిప్పేస్వామి, శ్రీధర్, ఓబుళపతి, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశ్, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, తెలుగునాడు సంఘం నాయకుడు నరసింహులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ఎపియుడబ్ల్యుజె జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, వార్డన్ నాగరాజు, అదిఅంధ్ర తిప్పేస్వామి, వైద్యసిబ్బంది సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ నేతన్న అవార్డు గ్రహీతగా జేఆర్ సిల్క్ అధినేత

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జేఆర్ సిల్క్స్ అధినేత జింకా రామాంజినేయులు ఉత్తమ నేతగా ఎంపికయ్యారు. 2024 సంవత్సరంలో భాగంగా ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా పల

03ATP20_03ATP20.qxd 20-09-2024 PM 10:52 Page 1

బిసి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ శంకర్‌రావు,రాష్ట్రయువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్ ఆదేశాల మేరకు జిల్లా బిసి సంక్షేమ సంఘంలో పలువురికి చోటు కల్పించారు. శుక్రవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్‌లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్‌నాగభూషణం అధ్యక్షతన పలువురిని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డికె రామలింగయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధిగా విజయ్ కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్,జిల్లా యువజన అధ్యక్షులుగా మనోజ్‌కుమార్ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా కేశవ కుమార్‌లను ఎంపిక చేస్తూ భాస్కర్‌బాబు, ఎస్ఆర్ నాగభూషణంలు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కూడా శ్రమించాలని, అలాగే ప్రతి గ్రామంలో బిసిలు పడుతున్న ఇబ్బందుల గురించి మనం తెలుసుకొని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. బిసిల హక్కుల సాధన కోసం ఎందాకైనా పోరాడు తామన్నారు. ప్రతి గ్రామంలోనూ బిసి జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, రాష్ట్ర నాయకులు బోనాల రఫీ, బిసి విద్యార్థి సంఘం నగర అధ్యక్షులు భరత్‌యాదవ్, మనోహర్, సుధీర్, టింకు, పవన్‌గౌడ్, శ్రీకాంత్, గురు సంఘం నాయకులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికైన వారిని సన్మానిస్తున్న బిసి సంక్షేమ సంఘం సభ్యులు

టిడిపి నూరు రోజులపాలన చీకటి పాలన - వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

తప్పుడు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఒక్క పింఛన్ మినహా ఈ రాష్ట్రానికి చేసింది ఏముందని, బుడమేరు వరదలు అరికట్టడంలో విఫలమై వందల ప్రాణాలు పోగొట్టడంలో తప్ప ఆయన సాధించిన ప్రగతి ఏముందో క్రింది వాటికి సమాధానం తెలపాలని వైసీపీ రాష్ట్ర పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెనుక రవీంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఒక్క పింఛన్ మినహా అమలు చేసిన పథకం ఏంటో తెలపాలన్నారు. ఖరీఫ్‌లో ప్రతి రైతుకి 20 వేలు ఇస్తానన్న చంద్రబాబు ఒక్క రైతుకు అయినా ఒక రూపాయి ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా..?

సూపర్ సిక్స్ పథకాలు ఏమైనా అమలు చేశారా..? ఉచిత ఇసుక హామీని అమలు చేశాడా..? ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశాడా..? నిరుద్యోగ భృతి గురించి ఊసేలేదు..ముస్లిం మైనార్టీ సంక్షేమానికి తూట్లు పొడుస్తూ వక్స్ బోర్డు బిల్లుకు మద్దతు ఇస్తూ వారి సంక్షేమానికి ఏమైనా చేశాడా అని ఆయన ప్రశ్నించారు. చంద్రన్న భీమా పథకాన్ని అమలు చేశాడా..? గత ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాల అభివృద్ధికి మెడికల్ సీట్లు ఇస్తే వాటిని వద్దన్న మాట వాస్తవం కాదా..? ఉచిత సిలిండర్ల హామీలు అమలు చేశారా..? వాలెంటీర్లను కొన సాగింది. జీతం పెంచుతాను అన్న మాట నిలబెట్టుకున్నాడా..? అని ఆయన నిలదీశారు. పైన చెప్పిన వాటితో పాటు ఇంకా అనేక హామీలు అమలు అన్నింటిపై ప్రజల దృష్టి మళ్లించడంలో భాగంగా అతి సున్నితమైన తిరుపతి లాంటి మహోన్నత దేవాలయంని దేవుళ్ల ప్రసాదాలని సైతం రాజకీయంగా వాడుకుంటూ ప్రజాదృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

వెన్నపూస రవీంద్రారెడ్డి

తనను మానసికంగా వేధిస్తున్న టీచర్లపై చర్యలు తీసుకోండి

ఆర్జేడీ, డీఈవోకు పామిడి ఎంఈవో-I జయనాయక్ ఫిర్యాదు - విచారణకు ఆదేశించిన ఆర్జేడీ శామ్యుల్ - విచారణ అధికారిగా డీఈవో నియామకం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తనను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్న ఎస్జీటీ టీచర్లపై చర్యలు తీసుకోవాలని పామిడి ఎంఈవో-1 జయనాయక్ గత నెల 23న విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవోకు వేర్వేరుగా రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఎంఈవో-1 జయనాయక్ మా ట్లాడుతూ...గత నెల 20న పామిడి మండల స్థాయి సర్దుబాటు కౌన్సిలింగ్‌కు ఖాదర్‌పేటలో పనిచేస్తున్న టీచర్ సతీష్‌కుమార్, కొండాపురంలో పనిచేస్తున్న టీచర్ వెంకటరమణ ఎంఈవో అనుమతి లేకుండా సంఘం పేరుతో వచ్చి అనవసరంగా కౌన్సిలింగ్‌లో జోక్యం చేసుకొని, నాపై దౌర్జన్యం చేసి ఘర్షణకు ప్రేరేపించారని, టీచర్ల సర్దుబాటును అడ్డుకోవాలని ప్రయత్నించారన్నారు. వీరు టీచర్లు అయివుండి ప్రైవేట్ వ్యక్తుల మాదిరిగా ప్రవర్తించారని ఆరోపించారు. వీరు తన పరిధిలో పనిచేస్తున్నప్పటికీ అధికారి అనే గౌవరం లేకుండా తన విధులలో జోక్యం చేసుకొని ఆటంకం కల్పిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ఎంఆర్‌సి కార్యక్ర మాలకు గాని, అధికారుల విధుల విషయంలో టీచర్లు, ఉపాధ్యాయ సంఘా లు జోక్యం చేసుకోకూ డదన్నారు. తాను గతంలో పాఠశాలల తనిఖీలకు వెళ్ళినప్పుడు వర్క్‌బుక్ చూడటానికి ప్రయత్నించగా...టీచర్ వెంకటరమణ వర్క్‌బుక్ ఎవరు చూడాలో మాకు తెలుసునని అమర్యాదగా ప్రవర్తించి, తనపై దౌర్జన్యం చేశారన్నారు. తాను ఆ టీచర్‌కు అధికారి కానట్టు అవిధేయతను ప్రదర్శించి, విద్యార్థుల ముందు, ఇతర టీచర్ల ముందు అవమా నపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, తనకు జీరో నాలెడ్జ్ అని తన వాట్సప్ గ్రూప్‌లో అసత్య ప్రచారాలు చేశారన్నారు. గత ఎడాది ఫిబ్రవరిలో నిబంధనల ప్రకారంగా సర్దుబాటు చేసినప్పటికీ.. .సర్దుబాటులో తప్పులు చేసినట్లు తనపై అనవసరంగా ఉన్న తాదికారులకు ఫిర్యాదు చేసి విచారణ వేయించారన్నారు. తాను తప్పు చేయ లేదు కాబట్టి ఉన్నతాధికారులు తనపై ఎలాంటి చర్యలు తీసుకోలే దన్నారు. కానీ టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను ఉల్లంఘించిన, తనపై ఫిర్యాదు చేసిన వారిపై ఉన్నతాధికారులు ఇంత వరకు ఎలాంటి శాఖపరమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆ ఇద్దరు టీచర్లు తనపై నేటికీ అసత్య ప్రచారాలు చేస్తూ నా ప్రతిష్టను దిగజార్చుతున్నారన్నారు. గతంలో వీరి ప్రేరణతో ఇద్దరు టీచర్లు తప్పులు చేస్తే మెమోలు ఇచ్చామని, ఆ తర్వాత ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్ళితే ఉన్నతాధికారులు విచారించి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు టీచర్లు దీనిని జీర్ణించుకోలేక అప్పటి నుండి తనపై దౌర్జన్యం చేయడం, ఘర్షణలకు దిగడం, వ్యక్తిత్వం హననం చేయడం లాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఆ టీచర్లకు తనను ఇబ్బంది పెట్టడంపై ఉన్న శ్రద్ధ ఉపాధ్యాయ వృత్తిపై లేకపోవడం బాధాకరమన్నారు. తాను తన వృత్తిపై శ్రద్ధ పెడుతుంటే ఆ టీచర్లు మాత్రం తనను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసేలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. టీచర్ వెంకటరమణ ఎంత బాధ్య తారహితంగా పనిచేస్తున్నరంటే ఆ పాఠశాలల్లో తాను బోధించే రెండో తరగతి విద్యార్థులకు విద్యా ప్రమాణాలు అత్యంత ఘోరంగా ఉన్నాయన్నారు. కావున దీనిపై ఆర్జేడీ, డీఈవో స్పందించి విచారణ చేసి ఆ ఇద్దరు టీచర్లపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



జయనాయక్ ఆర్జేడీ, డీఈవోకు ఇచ్చిన ఫిర్యాదు

విచారణకు ఆదేశించిన ఆర్జేడీ : తనను ఇద్దరు టీచర్లు మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని చేసిన ఫిర్యాదుపై ఆర్జేడీ కె.శామ్యూల్ స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా అనంతపురం డీఈవో బి.వరలక్ష్మిని నియామిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తానే విచారణ అధికారి: డీఈవో బి.వరలక్ష్మి : తనను ఇద్దరు టీచర్లు గత కొంత కాలంగా మానసికంగా వేధిస్తున్నారని పామిడి ఎంఈవో-1 జయనాయక్ గత నెల 23న ఆర్జేడీ, డీఈవోకు ఫిర్యాదు చేశారు. ఇందుకు ఆర్జేడీ స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా ఆర్జేడా తనను నియమించారు. తానే స్వయంగా విచారణ చేసి నివేదికను ఆర్జేడీకి అందజేస్తాను.

హిందీ భాషా దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన హిందీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ అధ్యక్షుడు పి.ఓబయ్య మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడేటువంటి భాష హిందీ అని, హిందీ భాష నేర్చుకున్నప్పుడే ప్రాంతీయ విబేదాలు ఉండవని తెలియజేశశారు. హిందీ సాహిత్యము గొప్ప గొప్ప కవుల అందించిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. హిందీ నేర్చుకోవడం వల్ల అనేక ఉపాధి అవకాశాలు నేడు దేశంలో లభ్యమవుతాయి అని కాబట్టి విద్యార్థులు అందరూ హిందీ నేర్చుకొని తమ భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకులు డా.యశోదాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్‌మౌళి, హిందీ విభాగ అధ్యక్షులు ఎంవిఎల్ నరసింహం, అధ్యాపకులు సోమశేఖర్, సూగప్ప, రామచంద్ర, యోగేశ్వర్ నాయుడు మందన్ మోహన్, అక్బర్ బాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి

జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ గ్రీవెన్స్ నిర్వహణ

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. బదిలీలు, సస్పెన్షన్ రీటిక్, ఇతర సమస్యలపై సిబ్బంది 08 పిటీషన్లు అందజేశారు. సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి, ఎస్పీ సిసి ఆంజినేయులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో పోలీసుల సమస్యలను తెలుసుకుంటున్న ఎస్పీ

సీతారం ఏచూరి జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

- మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు - ఉపాధిహామీ పథకం రూపకల్పనలో కీలకంగా పని చేశారు - సీతారాం ఏచూరి చిత్రపటానికి అనంతలో ఘన నివాళి

కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళులు అర్పిస్తున్న నేతలు

సంస్మరణ సభకు హాజరైన ప్రజానీకం, అభిమానులు

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకం చేయడంలో, కమ్యునిస్టు పార్టీలను బలోపేతం చేయడంలో దివంగత సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి కీలకంగా పని చేశారని, ఆయన జీవితాన్ని నేటితరం రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాల నిపలువురు వ్యక్తులు అభిప్రాయ పడ్డారు.

యూపిఏ ప్రభుత్వంలో ఉపాధిహామీ పథకం తయారీలో ఏచూరి కీలకంగా పని చేశారు. నమ్మిన సిద్ధాంతాన్ని విడనాడకుండా అవసరమైనప్పుడు అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు సాగాడని పలువురు వ్యక్తులు అభిప్రాయ పడ్డారు. స్థానిక లలిత కళాపరిషత్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అధ్యక్షతన శుక్రవారం దివంగత సిపిఎం నేతసీతారం ఏచూరి సంస్మరణ సభ పెద్ద ఎత్తున జరిగింది. సంస్మరణ సభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైవి.విశ్వేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, మాజీ ఎ మ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిపిఐ జిల్లాకార్యదర ఇశజాఫర్, అనంతపురం మేయర్ వసీం, సీపీఎం సీనియర్ నాయకులు ఓబులు, ఇ ంతియాజ్, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్, ఎస్ఎం బాషా, డాక్టర్ భానుకిరణ్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కెవి.రమణ, వికె.రంగారెడ్డి, డాక్టర్ ప్రసూన తదితరులు హాజరై ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేత, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తాను పార్లమెంట్‌లో సభ్యులుగా ఉన్నప్పుడు సీతారాం ఏచూరిని అతి దగ్గరగా గమనించానని ఆయన ఇతరులను అభిప్రాయాలను గౌరవించడంతోపాటు తన నిర్ణయాలను సూటిగా చెప్పగలిగిన మేధావని అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి వెళ్లిన రాజకీయ నాయకులు సీతారాం ఏచూరి లాగా రాణించడం చాలా అరుదు అన్నారు. తాను నమ్మిన కమ్యునిస్టు సిద్ధాంతాన్ని ఆచరిస్తూనే అనేక పార్టీల నాయకులను ఒక వేదికపైకి తీసుకురాగలిగిన గొప్ప మేధావి అని తెలిపారు. మాజీ ఎంపి, అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. యూపిఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రూపొందించడంలో ఏచూరి ది కీలక పాత్ర అన్నారు. అట్టడుగు ప్రజల అభివృద్ధి దేశాభివృద్ధి అని, ప్రజల మధ్య ఐక్యత అందుకు వారది అని అన్నారు. రాజ్య సభలో ఆయన చేసిన ఉపన్యాసాలు ఎంతో ఉత్తేజ కరమని అన్నారు. ఉరవకొండ మాజీఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉరవకొండలో సిపిఎం అభ్యర్థిగా తాను పోటీ చేసినప్పుడు ఢిల్లీ నుంచి వచ్చి ఎ న్నికల ప్రచారం చేశారని గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి శైలజనాథ్ మాట్లాడుతూ.. తాను విద్యార్థి నాయకుడిగా క ర్నూలు మెడికల్ కాలేజీలో పని చేసేటప్పుడు అనేక సందర్భాల్లో ఏచూరిని కలిశానని ఢిల్లీలో ఆయనను కలిసినప్పుడు రాజకీయ విషయాలు చర్చించడంతోపాటు తన వ్యక్తిగత విషయాలపై అడిగి తెలుసుకుని సలహాలు ఇచ్చే వారన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి గొప్ప ప్రజా నాయకుడు అద్భుతమైన వ్యక్త సాధారణ ప్రజలను సైతం తన ఉపన్యాసాలతో ఆలోచింపజేయగలిగిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న గౌడ్, ఎల్‌కెపి అధ్యక్ష, కార్యదర్శిలు వెంకట సుబ్బయ్య, పద్మజ,మాజీ సైనిక్ ఉద్యోగుల సంఘం నాయకులు షేకన్న, మహాబోది కృష్ణమూర్తి, సిపిఐ ఎంఎల్ నాయకురాలు చంద్రశేఖర్, న్యూ డెమోక్రసీ యేసురత్నం, ఎస్‌యుసిఐ రాఘవేంద్ర, గోవిందరాజులు, సిపిఎంజిల్లా కార్యదర ఇశ వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, సావిత్రి నాగేంద్రబాబల రంగయ్య, శ్రీనివాసులు నగర కార్యదర్శి రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెట్లే ప్రగతికి మెట్లు - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సర్పంచ్ అంజినేయులు యాదవ్,కార్యదర్శి మహమ్మద్ రఫి.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

చెట్లే ప్రగతికి మెట్లాని కావున సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటీని సంరక్షించి పర్యావరణాన్ని కాపా డాలని రాచానపల్లి గ్రామ సర్పం చ్ అంజినేయులు యాదవ్, కార్య దర్శి మహమ్మద్ రఫి తెలిపారు.శుక్రవారం అనంత రూరల్ మండల పరిధిలోని రాచా నపల్లి,అక్కంపల్లి గ్రామ పం చా యితీలాలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సచివాలయాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లాని సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావర ణాన్ని రక్షింతేనే మానవ మనుగడ ఎంతో బాగుంటుందని ఆదే విధంగా చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వర్షాలు సంవృద్ధిగా కురవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు,ఫిల్డ్ అసిస్టెంట్ సతీష్ కుమార్‌రెడ్డి, అంగన్‌వాడి సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాచానపల్లి,అక్కంపల్లిలో మొక్కలు నాటుకుతున్న సర్పంచ్.అధికారులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సర్పంచ్ అంజినేయులు యాదవ్,కార్యదర్శి మహమ్మద్ రఫి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటీని సంరక్షించాలని సర్పంచులు,నాయకులు,అధికారులు తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండల పరిధీలోని కందుకూరు, మన్నీల గ్రామ పంచాయితీలాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కృష్ణంరెడ్డిపల్లి,మన్నీల స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లాని సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షింతేనే మానవ మనుగడ ఎంతో బాగుంటుందని ఆదే విధంగా చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వర్షాలు సంవృద్ధిగా కురవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

మన్నీల,కృష్ణంరెడ్డిపల్లిలో మొక్కలు నాటుకుతున్న దృశ్యం

మొక్కలు నాటండి....పర్యావరణాన్ని కాపాడండి

ఎమ్మెల్యే దగ్గుబాటీ ప్రసాద్,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటీ ప్రసాద్, రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు.శుక్రవారం అనంత రూరల్ మండల పరిధీలోని రుద్రం పేట గ్రామ పంచాయితీ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా రామాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావం ణాన్ని రక్షింతేనే మానవ మనుగడ ఎంతో బాగుంటుందని ఆదే విధంగా చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వర్షాలు సంవృద్ధిగా కురవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికుమార్,ఈఓఆర్‌డి దామోధ ర్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి,సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

రుద్రంపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే,సర్పంచ్

అక్రమ ట్రాక్టర్ ఇసుకను పట్టుకున్న సిఐ కౌలుట్లయ్య

శింగనమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి క్రాస్, పాపినేపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం అక్రమంగా ఇసుక తరలి స్తున్నా రని, సమాచారం అందుకున్న శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కౌలుట్లయ్య తన సిబ్బందితో కలిసి వెళ్లి 3 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుం టామని,ఎవరైనా ఇసుక అక్రమ రవాణాపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా అందిస్తామన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న దృశ్యం

స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం 4వ రోజు కార్యక్రమాలు

రాప్తాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం రాప్తాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో సఫాయి మిత్రాలకు ప్రభుత్వ పథకాలు గురించి వివరంగా తెలియచేసి వాటి లబ్ది గురించి అవగాహన కల్పించడమై ంది. ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ తెలిపారు. అదే విధంగా తల్లి పేరుతో ఒక చెట్టు నాటడం కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్ర మంలో భాగంగా ప్రసన్నాయనపల్లి గ్రామ పంచాయితీలో వి.శశికళ, సర్పంచు, ఎంపిడిఓ, జె.సాల్మన్, విస్తరణాధికారి, టి.నరసింహారెడ్డి, పంచా యితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఆమరణ నిరాహార దీక్షకు సంఘీబావం తెలిపిన కాటమయ్య

ఆమరణ నిరహార దీక్షలో మాట్లడుతున్న నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనరు కాటమయ్య

బుక్కరాయసముద్రం సెప్టెం బర్ 20 ప్రభాతవార్త

ఏపీ ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా సంఘాలు,విద్యార్థి సం ఘాల ఆద్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరు గుతున్న అవినీతి పై న్యాయ విచారణ జరిపి డిసిఓని సస్పెండ్ చేయా లని,అనం తపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా శింగనమల నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎస్సీసెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య వెంకటాపురం గ్రామం బుక్కరాయసముద్రం మండలం వారి మిత్ర బృందం అండగా నిలిచి సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో వరికూటి కాటమయ్య తోపాటు జన్నే చిరంజీవి,మధు,రమేష్, తూముచెర్ల నరసింహులు,రాఘవ, రమేష్,జివిఎస్ మల్లికార్జున నాయక్, నార్పల జయరాం తదితిరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం : ఎంపిడిఓ నిర్మలాకుమారి

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పాఠశాల క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శివ ప్రసాద్, ఈఓఆర్డి మురళీ కృష్ణ, పిఈటిలు నందకుమార్, స్వర్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ అండర్-17 శింగనమల జట్టు, అండర్-14 పెరవలి జట్టు, అండర్-17 బాలికల విభాగంలో ఎంజిపి స్కూల్, అండర్-14 విభాగంలో సలకం చెరువు, వాలీబాల్ బాలుర విభాగంలో అండర్-14, అండర్-17 బండమీదపల్లి, బాలికల వాలీబాల్ అండర్-14 ఎంజిపి స్కూల్, అండర్-17 బండ మీదపల్లి, బ్యాడ్మింటన్ అండర్-17 సలకం చెరువు, అండర్-14 శింగనమల, బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 సలకం చెరువు, కోకో విభాగంలో అండర్-17 కెజిబివి, అండర్-14 ఎంజిపి పాఠశాల విజయం సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ తెలిపారు.

స్వచ్ఛతహీ కార్యక్రమంపై మహిళా సంఘ సభ్యులకు అవగాహన

మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

మహిళా సంఘాల సభ్యులతో కలిసి ర్యాలీ చేస్తున్న దృశ్యం

శ

04ATP20_04ATP20.qxd 20-09-2024 PM 11:02 Page 1

తీవ్ర సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తాం - దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు - ప్రజాప్రతినిధులు, అధికారులు జవాబుదారీగా పనిచేయాలి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తీవ్ర సంక్షోభంలోను సంక్షేమం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటికి పెద్దకొడుకుగా నిలిచారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా మండలంలోని చాలవేముల గ్రామంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సి, బిసి కాలనీల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వాకబు చేశారు. ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం నల్లమ్మగుడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద రోజుల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 5 హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వతేదీన పెంచిన పెన్షన్ మొత్తాన్ని సచివాలయం సిబ్బంది ద్వారా అందచేస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీడియా ముందుకు వచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కించుకో లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమిలేదన్నారు. గ్రామాల్లో ఎటువంటి కనీస సౌకర్యాలు అయిన సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్ర తినిధులు, అధికారులు గ్రామాల్లో సమస్యలపై జవాబుదారిగా పనిచేయా లన్నారు. వచ్చే దీపావళి నుండి మహిళలకు సంవత్స రానికి మూడు సిలి ండర్లను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించేబాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. వచ్చే ఐదేళ్ల నాటికి గ్రామాల్లో ఏఏ సమస్యలు వున్నా యో వాటిని తెలుసుకుని ఒక్కొక్కటి నెరవేర్చే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఎంఇఒ శ్రీదేవి, డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, ఇఒఆర్‌డి ఆనం ద్‌ప్రసాద్, ఏపిఎం వెంకటరామిరెడ్డి, సిఐ సుబ్రమణ్యం, సచివాలయం ఉద్యోగులు, సర్పంచులు, ఎంపిటిసిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనకు వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక మం అనంతపురం జిల్లా కళ్యాణదురనగం మండలంలోని గోళ్ల పంచాయితీ శీబాయి నరగామంలో సర్పంచ్ కవితా బొజ్జన్న ఆధ్వర్యతన ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు ఏన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్‌కటేచేసి, ఇది మంచి ప్రభుత్వం పాంప్లెట్లను విడుదల చేసి సమావేశాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లా డుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కూటమి ప్రభుత్వం నిలుపు కుంటూ ముందుకు సాగుతోందని, గ్రామంలో ఆగిపోయిన పాఠశాల భవనం పూర్తి చేయుటకు, అలాగే తాగునీటి పరిష్కారం త్వరలోనే ఇక్కడ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుం దని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వంద రోజులో కేవలం 250రూ పాయలు ఫించన్ పెంచారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పెంచిన ఫించన్ మొత్తాన్ని రూ.7వేలు అందించి మాట నిలబెట్టుకు న్నార న్నారు. గత వైసిపి ప్రభు త్వంలో నెల రోజుల పాటు వేతనాలు వేసేవారు కాదని, ఇప్పుడు ఉద్యోగులకు నెల మొదటి రోజునే అందుతున్నయన్నారు. ప్రజా పాలనలో వంద రోజుల్లోనే నిరుద్యోగులకు మెగా డిఎస్సీ విడుదల చేయడంతో కళ్యా ణదుర్గం ప్రాం తంలో ఉచిత డిఎస్సీ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా 1300 వందల మంది యువత శిక్షణ తీసుకుంటున్నా రన్నారు. వారికి మధ్యాహ్నం భోజన తో పాటు ఉచిత మెటీరియల్ కూడా ఇస్తున్నామని, గత ప్రభుత్వం పంచా యితీలను నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వం నేడు కూటమి ప్రభు త్వంలో పంచాయితీలకు నిధులు విడుదల చేయడం జలజీవన్ పథకంలో వైసిపి ప్రభుత్వంలో రూ.4500కోట్ల స్కామ్ చేసి ప్రజలకు ఇంటింటికి వేయా ల్సిన కుళాయిలు ఆగిపో య్యాయ న్నారు. వందలతో అంతలాకుతలమైన మన రాష్ట్రంలో ప్రజలకు అందుబా టులో ఉండి వారిని అన్ని విధాలుగా ఆదుకోవడ ంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం, గత వైసిపి ప్రభు త్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బకాయిలు చెల్లించి రైతులను ఆదుకోవడం, దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలెండర్ ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ప్రతి నెల రూ.1500 పథకం కూడా త్వరలో ప్రారంభిస్తారని, మనది అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, నియోజకవర్గంఅభివృద్ధి కోసం తిరుగుతున్నానని, ఇది ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో గత వైసిపి ప్రభుత్వం ఏకంగా జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యి వాడుతున్నారని తెలియడం చాలా బాధాకరమని, దేవుడి దగ్గరే ఇలాంటి వికృత చేష్టలను పాల్పడటం దారుణ మన్నారు. ప్రజలకు ఈ వంద రోజుల్లో చేసిన మంచిని తెలిపేందుకు ఇదది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా నియోజకవర్గానికి హంద్రీనివా నీళ్లు ఇచ్చిమాకు కూడా ఐఏబిలో భాగస్వా ములయ్యేలా చూడాలని కోరామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ సుస్మిత రాణి, సర్పంచ్ కవిత, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, బొజ్జన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

శ్రీవారి లడ్డు ప్రసాదంపై సీయం చంద్రబాబువి దుర్మార్గపు వ్యాఖ్యలు

- కోట్లాది మంది భక్తుల మనోభావాలపై టీడీపీ కుయూక్తులు క్షమించరానివి - ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదంపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభియోగాలు, కుటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుర్మార్గపు వ్యాఖ్యలు స్వామివారి కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని, మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి వాపోయారు. శుక్రవారం ఆయన వజ్రకరూరు మండలం తన స్వగ్రామమైన కొనకొండ్లలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కోట్లాది మంది భక్తులు పరమ పవిత్రమైనదిగా భావిస్తారని అలా ంటి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. సభ్య ఎమ్మెల్సీ: ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలు మంచిది కాదని ఎమ్మెల్సీ హితవు పలికారు. గతంలో వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ దేవస్థానం ఛైర్మెన్లుగా ఉన్నపుడు తిరుమల పవిత్రతను భక్తుల మనోభావాలను గౌరవి స్తూ స్వామివారికి సేవ చేయడం జరిగిందని వారు అన్యమతస్తులు కారని అన్నారు. 2019 నుండి 2024 వరకు స్వామివారి నైవేద్యాలు, భక్తుల ప్రసాదాల తయారీలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించారని, స్వామివారి లడ్డు తయారీలో ఎలాంటి రాజీ పడలేదని నాణ్యతా ప్రమాణా లన్నీ పరిశీలించిన పిమ్మటే ప్రసాదం తయారీకు వస్తువులను వినియోగిం చారన్నారు. ఎరువులతో పండించిన దినుసులను వాడ కుండా పూర్తిగా దేశీయ ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి, సేంద్రీయ సాగు ద్వారా పండించిన ఉత్ప త్తులతోనే ప్రసాదాలు తయారు చేశారని గ ర్తు చేశారు. రాజకీయాలు ఎప్పుడూ కూ డా మత విశ్వాసాన్ని గాని, భగవం తుడిని గాని కేంద్ర బిందువుగా చేసుకొని చేయ కూడ దన్నారు. రాజకీయ విద్వేషాలు ఏమి నా ఉన్నా వాటికి దేవాల యాలు, మసీ దులు, చర్చిలు తదితరాలు వేదికలు కాకూడ న్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వా సాన్ని, మత విశ్వాసాన్ని దెబ్బ తీసేలా ఉండ కూడదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హితవు పలికారు. ఇకనైనా తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టబోయే చర్యలు వెంకటేశ్వ రస్వామి ఔన్నత్యాన్ని, భక్తుల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ఉండా లేగాని ఇలాంటి దిగజారుడు విష బీజాలను భక్తుల మదిలో నాటే ప్రయ త్నాలు మానుకో వాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు మానే సి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సూచించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల నాగే శ్వరరావు, నెరమెట్ల తిప్పారెడ్డి, ఎం.వి.రమణయాదవ్, జయేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, ఆమిద్యాల చెన్నబ సన్న గౌడ్, శివలింగ, తిరుపాల్ యాదవ్, మహాలింగ, రామచంద్ర, లాలెప్ప, గురుస్వామి, కేశన్న, ముష్టూరు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వై.శివరామిరెడ్డి

పీజీఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదులపట్ల తక్షణమే స్పందించండి

-ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్, రూరల్ సషర్కిల్ కార్యాలయం తనిఖీలో జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వచ్చే పిర్యాదులపట్ల తక్షణమే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. శుక్రవారం సాయ ంత్రం ఆయన ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిల్ కార్యాలయాలను ఎస్పీ తనిఖీ చేసి పోలీస్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో తరచూ నమోద వుతున్న నేరాల గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్‌ను పరిశీలించి ఆయా కేసుల పురోగతిని తెలుసుకొని తగు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విజబుల్ పోలీసింగ్‌లు నిర్వహిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, రోడ్డు భద్రత నియమాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్స్, చెడునడవడిక కల్గిన వ్యక్తుల వివరాలు తెలుసుకొని వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని అదేశించారు. అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడిన ఎస్పీ పి.జగదీష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని పోలీస్ స్టేషన్‌లను సందర్శించడం జరుగుతోందని అందులో భా గంగానే ఉరవకొండ నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నా నన్నారు. ఉరవ కొండ ప్రాంతంలో ముఖ్యంగా ఏవిధ మైన నేరాలు అధికంగా నమోదు అవుతు న్నాయో ఆరా తీయడం జరి గిందని శాంతి భద్రతల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఆయన వెంట గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీని వాస్, ఉరవ కొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్.సురే ష్‌బాబు సిబ్బంది ఉన్నారు.

పోలీసు మైదానాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ పి.జగదీష్

.హైంధవ ధర్మాన్ని మంటగలిపిన అవినీతి జగన్‌కు తగిన శిక్ష త్పదు

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు - అక్రమార్జనే ధ్యేయంగా తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో హైంధవ ధర్మాన్ని మంటగలిపిన అవినీతి జగన్‌కు తగిన శిక్ష త్పదు అంటూ ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలి పారు. మడకశిరలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తిలతో మహిళలు నాయకులు, కార్యకర్తలతో కలిసి అమరాపురం బస్టాండ్‌లో జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గుజరాత్ ల్యాబ్‌లో నమూనా గత లడ్డు ను పరీక్షించి రిపోర్టును బహిర్గతం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధపడుతూ మాట్లా డారన్నారు. హిందువుల నమ్మకాన్ని భ్రష్టు పట్టించి, ప్రపంచంలోని వెంకన్న భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన అవినీతి ముఖ్య మంత్రికి జగన్ నువ్వు శిక్ష అనుభవించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహరాజు, ఉమాశంకర్, బలరాం, మేఘ న, రమేష్, శ్రీనివాసులు, నా యక్, హనుమంతు, శీనప్ప, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కల్లు మర్రి సర్పం చు నాగ రాజు, డీలర్లు చంద్ర, సోము, రవి, మహిళలు భ్రమ రాంబిక, జయమ్మ, నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, నాయకులు,

ప్రోటోకాల్‌పాటించి ప్రజా ప్రతినిధులను గౌరవించండి

- అభివృద్ధి పనుల వేగవంతంపై దృష్టి సారించండి - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - సాదాసీదాగా సాగిన జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశాలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులను గౌరవించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జడ్పి చైర్మన్ అధ్యక్షతన ప్రణాళిక, ఆర్థిక గ్రామీణ అభివృద్ధి పనులు, విద్య, వైద్యం స్థాయి సంఘం సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జడ్పిటిసిలు తమ మండలాల్లో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు తమకు ఆహ్వానించడం లేదని, తమ ప్రమేయం లేకుండానే పనులను ప్రారంభంతోపాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని జడ్పి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడు తూ.. అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు ఎవరూ అడ్డుకాదని, ప్రతి అధికారి ప్రోటోకాల్‌పాటించేలా జిల్లా స్థాయి అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. అదే విధంగా నల్లమాడ జడ్పిటిసి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధులను అన్ని మండలాలకు సమాన ప్రాతిపదికన పంపిణీ చేయాలని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని, మీ మండలాల్లో అత్యవసర పనులు ఏవైనా ఉంటే అంచనాలు పంపిస్తే మంజూ రు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా గతంలో జడ్పి నిధులకు సంబం ధించి అవసరమైన పనులను జడ్పిటిసిలు సూచిస్తే మంజూరు చేసేవారని ఇప్పుడు అధికారుల నుంచి సంతకాలు కోరుతుండటం సమంజసం కాదని పలువురు జడ్పిటిసి సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై జడ్పి సీఈఓ ఓబులమ్మ సమాధానం ఇస్తూ ఒకే పనికి పంచాయితీలు, మండలాలు, జిల్లా పరిషత్ నుంచి వస్తు న్నాయని, పనులు మంజూరు అయ్యాక, వేరే గ్రాంట్‌లో చేపడితే ఆ పనులు రద్దు అవుతాయని, భావనతోనే అధికారులు లేక నిబంధనలు పెట్టామని వాటిని సరిదిద్దుతా మని పేర్కొన్నారు. అదే విధ ంగా సచి వాలయ భవనాలు దాదాపు పూర్తి అయ్యాయని, చిన్న చిన్న పనుల వల్ల పూర్తి స్థాయి బిల్లులు రాలేదని, పనులు కొనసాగించ మంటే చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురాగా ఆయా పనులను పరిశీలిస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. అదే విధంగా పలు వురు సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను త్వరి తగతిన పరిష్క రించే దిశగా చర్యలు చేపట్టాలని జడ్పి చైర్మన్ బోయ గిరి జమ్మ అధికారు లను ఆదేశించారు. దీంతోపాటు అభివృద్ధి పనులను వేగవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా జడ్పిటిసి మహేష్ అధ్యక్షతన వ్యవసాయం, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ అధ్యక్షతన సాం ఘీక సంక్షేమం, హసీనా భా ను అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళ మ్మ, డిప్యూటీ సీఈఓ లలితా భాయితోపాటు పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్

కదిరిని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రాబోయే ఐదేళ్ల కాలంలో కదిరి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమానికి శుక్రవారం పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ అధ్యక్షత వహజంచారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎ న్నికల్లో రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారని, ప్రజలు ఏకమై అవినీతి ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. బాబుపైన నమ్మకంతోనే మళ్లీ రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి తీసుకొచ్చారని ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు వంద రోజులపాలనలో ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా చేయడంతోయువత జరిగిన ఎన్నికల్లో కసిగా పని చేశారని చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన మొదటి రోజే మెగా డిఎస్సీపై మొదటి సంతకం చేశారన్నారు. జగన్ గత ఐదేళ్లలో రూ.250తో పెంచుకుంటూ పోతే బాబు వృద్ధులకు, వితంతువులకు 4వేలు పెంచడంతో పాటు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల మొత్తాన్ని సైతం ఒకేసారి అందించడం జరిగిందన్నారు. సామాజిక పింఛన్ పథకాన్ని స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశ పెడితే చంద్రబాబునాయుడు రూ.4వేలు అందిస్తున్నారన్నారు. ల్యాండ్ పేరిట జగన్ ప్రజల భూములకు సంబంధించి ఒరిజినల్ దస్త్రాలను తమ వద్దే ఉంచుకుని జిరాక్స్ పత్రాలను ఇచ్చి భయాందోళనలకు గురి చేశారన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలలో భాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశారన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మూడు సిలెండర్ల పథకాన్ని దీపావళి పండుగకు అమలు చేయడంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఈ ప్రభుత్వం వందరోజుల్లో చేసిన అభివృద్ధిని ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల ద్వారా వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని, జవాబు దారిగా ఉంటూ చిత్తశుద్ధితో పని చేస్తూ అవినీతి రహిత పాలన అందజేయడమే కూటమి లక్ష్యం అన్నారు. కదిరి నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిరహిత పాలన అందించాలని అధికారులు అవినీతికిపాల్పడితే తాట తీస్తానన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అధికారులు కూడా సహకరించాలని, వచ్చే రోజుల్లో ప్రజలు ఏదైతే ఆశించారో వారి ఆశయాలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను తూచాతప్పకుండా అమలు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు రాజశేఖర్‌చారి, కిష్టప్పతోపాటు నాయకులు కెఎస్ బాహుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

శ్రీవారితో ఆటలు వద్దు..- అధికార ప్రతినిధి సోమశేఖర్

కదిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ప్రపంచంలోనే ఎంతో ప్రఖ్యాతి గాంచినటువంటి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయం శ్రీవారితో ఆటలు వద్దని శ్రీవారిని పవిత్రంగా పూజించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పల్లెపు సోమశేఖర్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఉన్నటువంటి హిందూ సమాజంలోని వారందరూ కూడా ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసినటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని అందుకు కారకులైన అప్పటి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి, చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి, ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తులను తిరుమల తిరుపతి దేవస్థాన బాధ్యతలను అప్పగించి అపవిత్రం చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తన సామాజిక వర్గానికి మాత్రమే టిటిడి అధికారం ఇచ్చి మిగతా సామాజిక వర్గాన్ని విస్మరించడం ఎంతో సిగ్గు చేటని, ఇలాంటి వారిని శ్రీవారి భక్తులందరూ చీకొట్టారని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి మంచి ప్రభుత్వం అనిపించుకున్నారన్నారు. విజన్ ఉన్న నాయకునిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యో గుల నోటిఫికేషన్ మొదటి సంతకం ఈ ప్రభుత్వం పూర్తి చేసిం న్నారు. వచ్చే రోజుల్లో కూడా రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించి ప్రజలకు మంచి చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న అధికార ప్రతినిధి పల్లెపు సోమశేఖర్

క్రికెట్ మ్యాచ్ తిలకించిన కలెక్టర్,ఎస్పీ

మ్యాచ్ తిలకించిన కలెక్టర్,ఎస్పీ

అనంతపురం క్లాక్‌టవర్ ,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురం నగర శివారుల లోని ఆర్డీటీ స్పోర్ ్ట సెంటర్ లో ఆఖరి రౌండ్ ఇ